

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 234 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 21, జూలై 2025 | పేజీలు 4 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# పంచాయితీలతో ప్రాణాలు తీయిస్తున్నారు



పెత్తందారుల్లాగా "చలామణి అవుతున్న" పెద్ద మనుషులు

భూ పంచాయితీలలో తలదూరుస్తున్నారు

పంచాయితీల పేర్ల మీద వేల రూపాయల డిపాజిట్లు వసూలు చేస్తున్నారు

చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు అసాంఘిక శక్తులుగా మారుతున్నారు

కులకట్టు సాంప్రదాయాలంటూ రాజకీయాలు చేస్తున్నారు

భార్యాభర్తల పంచాయితీలలో తల దూరుస్తున్నారు

గ్రామాల్లో ఒకరి భూమిని మరొకరికి పాబందులు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారు

అనుమతులు లేని పంచాయితీలను అడ్డాలుగా మార్చుకొని బెదిరిస్తున్నారు

ఏ పోలీస్ స్టేషన్‌లో చూసిన పెద్ద మనుషులదే హవా..

పోలీసుల పేర్లు చెప్పి పైసలు పెట్టిస్తూ పంచాయితీలు చేస్తున్నారు

శాంతి భద్రతలకు పూర్తి విఘాతం కలగడానికి వీళ్లే కారణం

చట్ట విరుద్ధమైన పంచాయితీలపై చర్యలు ఉండవా !

డాక్టర్ బరిగెల శివ

డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

చట్టబద్రతకు విఘాతం కలిగిస్తూ శాంతి భద్రతలకు విరుద్ధంగా పెత్తందారి వ్యవస్థను తలపించేలా తెలంగాణ రాష్ట్రంలో పెద్దమనుషుల పంచాయితీలు జరుగుతున్నాయని డాక్టర్ బరిగెల తీవ్రంగా వ్యతిరేకించారు. చట్ట విరుద్ధమైన కార్యక్రమాలను పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీలుగా ఏర్పాటు చేస్తూ ఇరువర్గాలకు సమన్యాయం చేస్తామని ప్రజలకు తీవ్ర మోసం చేస్తున్నారన్నారు.క్రిమినల్ నేర చరిత్ర కలిగిన తాజా మాజీ రాజకీయ నేతల కనుసందల్లో భూ పంచాయతీలను పెట్టిస్తూ సామాన్యుల భూములను భూకబ్జాదారులకు అనుకూలమైన వ్యక్తులకు రాసిపెట్టిస్తూ పంచాయతీలలో పాబందులు చేస్తున్నారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉన్నప్పుడు ఇటు పోలీసులకు అటు ప్రజలకు

- మిగతా 4లో..



## వరంగల్‌లో క్రికెట్ స్టేడియం

సీఎం రేవంత్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యేలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు

యంగ్ స్పోర్ట్స్ స్కూల్ ప్రస్తావన తెచ్చిన శాసనసభ్యులు

సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

వరంగల్ జిల్లాలో ఆధునిక క్రికెట్ స్టేడియం నిర్మాణం కోసం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన జిల్లా ఎమ్మెల్యేలు విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి కోసం జరిగిన సమావేశంలో యంగ్ స్పోర్ట్స్ స్కూల్ స్థాపనతో పాటు స్టేడియం అంశంపై ప్రధానంగా చర్చించారు. ఈ మేరకు సీఎంకు వినతిపత్రం సమర్పించారు. అందుకు సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, క్రీడా మౌలిక సదుపాయాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే, విదేశీ పెట్టుబడులను ఆకర్షించినందుకు ఎమ్మెల్యేలు సీఎంకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



## మరోసారి విదేశీ పర్యటనకు వెళుతున్న ప్రధాని మోదీ

జూలై 23 నుంచి 26 వరకు మోదీ విదేశీ పర్యటన

జూలై 23 నుంచి 24 వరకు బ్రిటన్‌లో పర్యటన

25, 26 తేదీల్లో మాల్దీవుల్లో పర్యటన



3

## భారత్ మరో కీలక ఘనత..




3

మలేరియా నివారణకు స్వదేశీ వ్యాక్సిన్

భారతీయ పరిశోధన సంస్థల కీలక ముందడుగు

'అడ్‌ఫాల్సివాక్స్' పేరిట స్వదేశీ మలేరియా వ్యాక్సిన్ అభివృద్ధి

సంప్రదాయ వ్యాక్సిన్ లతో పోల్చితే విస్తృత రక్షణ



## రాజమండ్రి సెంట్రల్ జైలుకు మిథున్ రెడ్డి తరలింపు

ఏపీ లిక్కర్ స్కాంలో మిథున్ రెడ్డి అరెస్ట్

ఆగస్టు 1 వరకు జ్యుడిషియల్ రిమాండ్

2

## రైతు సమస్యలు పరిష్కరించకపోతే సిఎం ఇంటి ముందు ధర్నా

మాజీ మంత్రి ఎర్రబెల్లి

నీళ్లు ఎన్ని రోజుల్లో విడుదల చేస్తారో చెప్పండి

రైతులకోసం పాదయాత్ర చేస్తే దాన్ని కూడా వక్రీకరించడం వాళ్ళ మూర్కత్వానికి నిదర్శనం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

వివరాలు 2లో

# సంపాదకీయం

## మావోల సైద్ధాంతిక మార్పు తప్పనిసరి!

మావోయిస్టులు సాయుధ దళాల పంథామార్చుకున్నాయని వస్తున్న వార్తలలో నిజం ఎంతైనా ఉండవచ్చు! కానీ, చత్తీస్‌గఢ్‌లో సామూహిక మానవ హననం కాస్తా తగ్గుముఖం పట్టిన జాడలను బట్టి మనం నిర్ధారణకు వస్తున్నాము. ఎదురుదెబ్బ తగిలినప్పుడు ఏపార్టీనైనా తన వ్యూహాన్ని మార్చుకుంటుంది? అందునా విప్లవం పార్టీ అయిన మావోయిస్టు పార్టీ అందుకు మినహాయింపు కాదు. నష్టాలు తగ్గించుకోవడానికి పిఎల్‌జిఎను నలుగురైదుగురు దళాలస్థాయికి కుదించారని, కార్యకర్తలు, నాయకులు ప్రజల్లో కలిసి జీవిస్తున్నారనేది దాని సారాంశం. ఇది మావోయిస్టు కొత్త సిద్ధాంతం ఏమీకాదు! అర్ధవలస, -అర్ధభూస్వామ్య దేశంలో మావో అనుసరించిన ప్రాథమిక వ్యూహాత్మక విధానమే అది. గెరిల్లా పోరాటం! కాకుంటే, మావోయిస్టులే విప్లవ పరిపక్వ స్టేజీలో చేయాల్సిన పిఎల్‌జిఎ ఏర్పాటు ముందే చేయడం, మారుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎదుర్కొనే వ్యూహం లేకపోవడం మావోయిస్టు పార్టీ నష్టాలకు ప్రధానకారణం. ఎందుకంటే ఈ పాఠం నక్సల్బరీ కాలంనుండి ఎదురవుతున్నదే? కాకుంటే, గుణపాఠాలలోనే ఏదో సైద్ధాంతిక సెక్టేరియన్ ఇగో ధోరణి అడ్డువస్తున్నట్లు ఉంది. చత్తీష్‌గఢ్ పరిణామాలు (%జష్ట్రష్ట్రుఅంష్ట్రుతీష్ట్ర సవజవశ్రీశీజూ-ఎవత్‌ం%) చారిత్రకంగా ఒక్క మావోయిస్టు పార్టీకే కాదు విప్లవ పార్టీలకన్నింటికీ గుణపాఠమే? కాల, మాన పరిస్థితులు మార్క్సిజానికి ప్రధానాంశమే! ఒక అర్ధశతాబ్ద కాలం కఠోర విప్లవదీక్షకు అంకితమై, వ్యవస్థ మార్పునకు సంకేతం అవుతారనుకున్న సిపిఐ (మావోయిస్టు) పార్టీ కేంద్ర కార్యదర్శి నంబాల కేశవరావు తదితరుల మరణం విప్లవోద్యమం కార్యకర్తలకు, అభిమానులకు షాకింగ్ అంశమే? ఇప్పుడున్న వ్యవస్థలో సామాజికంగా, రాజకీయంగా మౌలిక మార్పు కోరుకునే ప్రజలకు ఇది అశ నిపాతం లాంటి సంకేతమే! 1970 దశకంలో 200 మందికిపైగా కార్యకర్తలను కోల్పోయిన శ్రీకాకుళం ఉద్యమం తర్వాత ఆ స్థాయిలో పెద్ద సంఖ్యలో విప్లవోద్యమం కార్యకర్తలను నష్టపోయిన సంఘటన తిరిగి దండకారణ్యం లోనే జరిగింది. ఇప్పటి వరకు చత్తీస్‌గఢ్ కేంద్రంగా కొనసాగుతున్న ఆపరేషన్ 'కగార్'లో దండకారణ్యంలో ఇప్పటివరకు 500పైగానే మావోయిస్టు పార్టీ కార్యకర్తలు, మద్దతుదారులైన గిరిజనులను ఎన్‌కౌంటర్ పేరుతో చంపివేయబడ్డారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు పైకి ప్రకటించకుండానే శ్రీకాకుళం అడవులను రక్తసిక్తం చేస్తే! ఇప్పటి కేంద్ర ప్రభుత్వంలోని పెద్దలు హోంమంత్రి అమిత్ షా, ప్రధాని నరేంద్ర మోడీ మావోయిస్టులను మట్టుపెడతామనే బహిరంగ ప్రకటన తో మార్చి 2026 తేదీని కూడా డెడ్‌లైన్ కూడా ప్రకటించి దండకారణ్యంలో ఒక రకంగా మావోయిస్టుల ఏరివేత వేటను కొనసాగిస్తున్నారని చెప్పక తప్పదు? రాజ్యాంగం ప్రతిపాదించిన జీవించే హక్కును కూడా కాలరాస్తున్నారని హక్కుల సంఘాలు మొత్తుకుంటున్నా, కమ్యూనిస్టు పార్టీ లు ఉమ్మడిగా తెలుగు రాష్ట్రాలలో ఆందోళన చేస్తున్నా? కేంద్ర ప్రభుత్వం పట్టించుకున్నట్లు లేదు. తాజా పరిస్థితిలోఅనేక మంది గిరిజనులు చనిపోతున్నారు! కనుక కేంద్రం తో చర్చలు జరుపుతామని ఒక అడుగు వెనక్కు వేసి నక్సలైట్లు ప్రకటించినా కేంద్రం తన పట్టు సడలించకుండా మావోయిస్టు పార్టీని వెంటాడి, వేటాడి చంపుతున్నది? అందుకు శత్రుదేశం మీద వాడిన విధంగా డ్రోన్లు, హెలికాప్టర్‌లు వాడుతుంది! ఇండో -పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు కూడా దండకారణ్యంలో ఎన్‌కౌంటర్‌లను ఆపలేకపోయాయి? ఈ స్థితి ఏర్పడడానికి ప్రధాన కారణం కమ్యూనిస్టు వ్యతిరేక ఒక దృఢమైన అతివాద హిందూ సైద్ధాంతిక నిబద్ధత కలిగిన సంఘ్ పరివార్ ఎజెండా అమలు పరిచే శక్తులు కేంద్రంలో నిర్ణయాత్మక స్థానంలో, ముఖ్యంగా అధికారంలో ఉండడమే కారణం కావచ్చునేమో? కనీసం కనికరం, మానవత్వం లేని రక్తపాతాన్ని బహిరంగంగా చెప్పడం వెనుక ఆంతర్యం కూడా ప్రశ్నించే తత్వాన్ని హతమార్చే వ్యూహం తప్ప మరొకటి కాదు! అయితే మావోయిస్టు పార్టీ కేంద్ర కార్యదర్శి మరణంలో కోవర్టు పాత్ర ఉందని, అనేక మరణాల వెనుక కోవర్టు పాత్రలు ఉన్నాయని బహిరంగంగా ప్రకటించిన మావోయిస్టు పార్టీ కోవర్టులు అనబడే సమస్యను గత యాభై ఏళ్ళుగా ఎందుకు అధిగమించలేకపోయిందనేది ప్రశ్నార్థకం? ఇన్నేళ్ళ పోరాటంలో ఇంకా ఇదో చిక్కు సమస్యే అయితే? ఎందుకు అధిగమించలేకపోయారనేది కొత్త పాఠం ఏమీ కాదు, పాత పాఠమే! ఇదే సమయంలో దేశంలో మావోయిస్టు ఆచరణకు ఏకైక గీటురాయిగా భావించిన జనతన సర్కార్, దండకారణ్యం విప్లవోద్యమం ఒడిదుడుకులకు లోనుకావడం అనేది. దేశవ్యాప్తంగా సామాజిక, మౌలిక మార్పు, రాజకీయ ప్రత్యామ్నాయం కోరుకుంటున్నా సామాన్య ప్రజలకు ఈ దండకారణ్యం పరిణామాలు నిరాశ, నిస్పృహ పర్చాయనడంలో సందేహం లేదు! ఇక మావోయిస్టు సిద్ధాంతం అనుసరించే శ్రేణులు కూడా తమ సైద్ధాంతిక పునాది మారకపోయినా! ఎత్తుగడలు, పోరాట వ్యూహాలు అమలులో మార్పులు, చేర్పులు గురించి ఆత్మసమీక్ష ఇప్పటికైనా అవసరమే? యాభైఏళ్ళు పైబడిన నక్సలైట్ ఉద్యమం ఎందుకు ఇంకా తప్పటడుగులు వేస్తుంది? మావోయిస్టు సైద్ధాంతిక నేపథ్యం స్వీకరించిన వారిలో ఎందుకు ఇన్ని, వైవిధ్యాలు, గ్రూపులు ఉన్నాయి? నక్సలైట్లు, ప్రజల త్యాగాలను దండకారణ్యం పరిణామాల నేపథ్యంలో ఒక్కసారి సమీక్షించుకుంటే!

భూసమస్య కేంద్రంగానే నక్సలైట్ ఉద్యమం అంకురార్పణ జరిగింది. 1969లో నక్సల్బరీ ఉద్యమం, దాని మార్గదర్శకంలో వచ్చిన శ్రీకాకుళం గిరిజన రైతాంగ పోరాటాన్ని ఆనాటి ప్రభుత్వం ఎన్‌కౌంటర్స్ ద్వారా ముఖ్యనేతలను హతమార్చడం ద్వారా అణచివేశారు. ఇక నక్సలైట్ ఉద్యమం తెలంగాణలో గోదావరి లోయలో గిరిజనుల పోడుభూముల ఉద్యమం, సిరిసిల్ల, జగిత్యాల భూస్వామ్య వ్యతిరేక పోరాటంగా ముందుకు వచ్చింది. అటు తర్వాత ఆ ఉద్యమాలు రక్తపుటేరులు పారించి పాలకులు అణచివేతకు గురిచేశారు. తెలంగాణ రాష్ట్రంలో నక్సలైట్ ఉద్యమం ముక్కచెక్కలుగా మారి ప్రస్తుతం సిపిఐ ఎంఎల్ పేరుతో అనేక గ్రూపులు మనుగడ సాగిస్తున్నాయి. ఇల్లెందు, సిరిసిల్లలో ఆయా గ్రూపులు తెలుగు రాష్ట్రంలో శాసనసభలో కూడా ప్రవేశించారు. తెలంగాణలో చైతన్యం పొందిన మావోయిస్టులు, ఉన్నత విద్యావంతులు దండకారణ్యం కేంద్రంగా పనిచేసి ఓ సాయుధ క్యారిడార్ నిర్మాణానికి అంకురార్పణ చేశారు. గత 30 ఏళ్ళుగా నక్సలైట్ ఉద్యమం చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, తెలంగాణ, ఒడిశా, బీహార్, బెంగాల్ రాష్ట్ర దండకారణ్యంలో గిరిజన ప్రజలను సమీకరించి మధ్య భారతంలో ఓ బలమైన విప్లవోద్యమం నిర్మాణానికి పునాదులు వేశారు. అంతేకాదు మావోయిస్టు సిద్ధాంతం అమలు మోడల్‌గా దండకారణ్యంలో ప్రజల ప్రత్యామ్నాయ ప్రభుత్వం పేరుతో జనతన సర్కార్ ఏర్పరిచారు. పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పిఎల్‌జిఎ) ప్రారంభించారు. వేలమంది త్యాగాలతో నిర్మితం అయిన ఉద్యమం అణచివేతకు గురై ప్రశ్నార్థకంగా మిగిలింది. ఇప్పుడు నక్సలైట్ ఉద్యమం పరిణామాలు గమనించిన ప్రజలకు కొన్ని ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. 1949లో ఆనాటి చైనా పరిస్థితి కనుగుణంగా రూపొందించిన గెరిల్లావార్ వ్యూహం అమలు, రవాణా సౌకర్యాలు ర్యాపిడ్‌గా మారిన, సాంకేతిక పరిజ్ఞానం చాలా వేగంగా విస్తరించిన ఈ దశలో ఎంతవరకు సబబు? సాయుధ పోరాట సంకల్పం కాలానుగుణంగా ఉందా? లేదా? నక్సల్బరీ, శ్రీకాకుళం, గోదావరి లోయ, ఇప్పుడు దండకారణ్యం నేర్పుతున్న పాఠాలు, గుణపాఠాలు ఇప్పుడైనా మావోయిస్టులు సమీక్షించుకోవాలసిన అవసరం ఉంది. ఒకవైపు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి భారత సైన్యం పాకిస్తాన్‌లోని ఉగ్రస్థావరాలు, మిలిటరీ స్థావరాలు కొన్ని నిమిషాల వ్యవధిలో ధ్వంసం చేశాయి. ఇలాంటి ఆధునిక భారత సైన్యాన్ని దండకారణ్యంలో మావోయిస్టుల అణచివేతకు పెద్దఎత్తున కేంద్రం ఉపయోగిస్తున్నప్పుడు కేవలం తమ దగ్గర ఉన్న తుపాకులతో ప్రజల రక్షణ సరే! తమను తాము కాపాడుకునే స్థితి లేదు? 30 ఏళ్ళుగా అనేక ఒడిదుడుకులు, అష్టకష్టాలుపడి నిర్మించిన ఉద్యమం కళ్ళ ముందే కుప్పకూలుతుంటే? ఆచరణ, అనుభవాలు నుండి మావోయిస్టులు పాఠాలు తీసుకోవాల్సిన అవసరం ముందుకు వచ్చింది. మార్క్సిజం గురించి, మావోయిస్టుల గురించి మాలాంటి వారు మాట్లాడడం హాస్యాస్పదం అనిపించినా అనిపించవచ్చు? కానీ, మార్క్సిజం జడపదార్థమో? పిడి వాదమో? కానేకాదు! పరిస్థితి కనుగుణంగా మార్చుకోవాలసిన సంకేతాలు ఇచ్చే నిత్యనూతన సిద్ధాంతం? ఇప్పటికీ ప్రపంచాన్ని అంతగా ప్రభావితం చేసిన సామాజిక సిద్ధాంతం లేనే లేదు? మరి మావోయిస్టులు తమ సైద్ధాంతిక పునాది కనుగుణంగా ప్రస్తుత పరిస్థితి కనుగుణంగా మారతారా? లేక పాత సిద్ధాంత పునాది వీడేది లేదని ప్రకటిస్తారా? అనేది వారివారి ఇష్టం. కానీ ప్రజల ప్రయోజనాలు కాంక్షించే మనం కూడా ప్రజల్లో అంతర్భాగం అనే ప్రాథమిక సూత్రం మాత్రం వారికీ వర్తిస్తుంది! నక్సలైట్ల త్యాగాలను అర్థం చేసుకుంటే వారి నైతికతను, పట్టుదలనూ, సైద్ధాంతిక నిబద్ధతనూ ఎవరూ తప్పుపట్టలేరు సరికదా! విస్తరిల్లుతున్న అవకాశవాద రాజకీయాల ఊబిని చూస్తున్నప్పుడు, నూటికి నూరు శాతం నిజాయితీకి నిలువుటద్దం మావోయిస్టులే కనిపిస్తారు! అయితే, మారుతున్న కాల, మాన పరిస్థితుల్లో మావోయిస్టు త్యాగాలు నేర్పుతున్న పరమార్థం ఏమిటి? సందేశం ఏమిటి? త్యాగాలకు కొన్ని పరిమితులు అవసరమే కదా? ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అబివృద్ధి చెందుతున్న ఈ దశలో అందుకనుగుణంగా మావోయిస్టులు వ్యూహం, ఎత్తుగడలలో, సైద్ధాంతిక ఆచరణీయ స్థితిలో ఉన్న పరిమితులను దృష్టిలో పెట్టుకొని ఆలోచించాల్సిన అవసరం ముందుకు వచ్చింది. పాలకులు కూడా మావోయిస్టులు ఒక అడుగు వెనక్కువేసి చర్చలు కోరుకున్నప్పుడు ఇంత పాశవికంగా, ఆటవికంగా హతమార్చవలసిన అవసరం లేదు? శవాలను కూడా తామే దహనం చేసే పాశవికత, శవాలు ముందు పిశాచ నృత్యాలు చేయాల్సిన అనైతికత అవసరం లేదు? అటు ప్రభుత్వం, ఇటు మావోయిస్టుల సాయుధ చర్యల మధ్యలో నలిగిపోతున్న, ఛిద్రం అయిపోతున్న గిరిజన ప్రజల దైనందిన జీవితం గురించి సంయమనం పాటించడం, ఇరువైపులా ఆలోచించడం ఇప్పటికిప్పుడు, అత్యవసరమే మరి!

# 'స్థానికంలో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యం'

### గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలి

**ఐనవోలు, (జై భీమ్ న్యూస్)**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యమని మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ తంపుల మోహన్ స్పష్టం చేశారు. ఇందుకోసం పార్టీ శ్రేణులు రెట్టించిన ఉత్సాహంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని సూచించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం మండల కేంద్రంలో ఎంపీటీసీ స్థానాల సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ....ఆరు గ్యారెంటీలంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలులో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఇచ్చిన హామీలను అరకొరగా అమలు చేస్తూ వారిని మభ్యపెడుతోందని అన్నారు. దీంతో ప్రభుత్వానికి బుద్ధిచెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఈ క్రమంలో పార్టీని



బలోపేతం చేయాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తక్కళ్లపెల్లి చందర్ రావు,గ్రామ పార్టీ ఇంచార్జ్ మహమ్మద్ ఉస్మాన్ అలీ, మాజీ సర్పంచ్ పల్లకొండ సురేష్,జయశంకర్,జగపతి, రాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు కుమార్, లక్ష్మణ్, ఎల్లగౌడ్,అశోక్,రఘువంశీ,రాజు, వెంకటరమణ, సంతోష్, యాకయ్య, అనిల్, రవి, రాజు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలు పరిష్కరించకపోతే సిఎం ఇంటి ముందు ధర్నా






### మాజీ మంత్రి ఎర్రబెల్లి
### నీళ్లు ఎన్ని రోజుల్లో విడుదల చేస్తారో చెప్పండి
### రైతులకోసం పాదయాత్ర చేస్తే దాన్ని కూడా వక్రీకరించడం వాళ్ళ మూర్ఖత్వానికి నిదర్శనం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**మహబూబాబాద్ జిల్లా జై భీమ్ న్యూస్**

రైతులను ఆగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని రోజుల్లో నీళ్లు వదులుతారో చెప్పండి అప్పటివరకు వేచి చూస్తాం తదుపరి కార్యాచరణ పాదయాత్ర చేసి ఈ ప్రభుత్వం మెడలు వంచి అయినా సరే రైతులకు సాగునీరు అందియడమే మా ఉద్దేశం. ప్రతి చోట కాలువల వెంబడి సాగులో ఉన్న ఎండిపోతున్నాయి. రైతులకు భరోసాగా ఈ రైతు పాదయాత్ర చేపట్టానని, వానాకాలం పంటలకు నీళ్లు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం.. అన్నదాతల పట్ల కపట ప్రేమ చూపుతోందని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వనికి పంటలపై ముందు చూపు లేదన్నారు. కాలువలకు నీళ్లు ఇవ్వకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటిముందు రైతులతో మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తానని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి హయాంలో ఇక్కడి శాసనసభ్యులు, అధికారులు నిద్రావస్థలో పని చేస్తున్నారని, కానీ కేసీఆర్ హయాంలో రైతులకు దేవాదుల, ఎస్ఆర్ఎస్పి ద్వారా 360 రోజులు నీళ్లు అందించామన్నారు. మూడు నెలల ముందే సమీక్షలు చేసి చెరువులు నిండు కుండాల నింపే ప్రణాళికలు సిద్ధం చేశామని గుర్తు చేశారు. రెండేళ్ల నుంచి రైతులు అరిగోసా పడుతున్నారని, ఇప్పటికైనా కాలయాపన చేయడం మానుకోవాలి అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే వేలా ఎకరాలు నీళ్లు లేక ఎండిపోయాయని, రైతులకు రైతు బంధు, రైతు భీమా, రుణ మాఫీ లేదని ఎద్దేవా చేశారు. సర్కార్ దొంగ హామీలు దేవుడెరుగు రైతులను మోసం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లోగా నీళ్లు వదలక పోతే ఈ ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదు, రైతుల సమస్యలు పరిష్కరించకపోతే సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముందు ధర్నాకు దిగుతామని హెచ్చరించారు.

# అంబేద్కర్ నగర్ డబుల్ బెడ్ రూమ్‌పై వస్తున్న వార్తలు కల్పితాలు

### వీటి..వలన స్థానిక ప్రజలకి నష్టం
### డబుల్ బెడ్ రూమ్ అభివృద్ధి కమిటీ

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

సభ్యుల ఆవేదన గత టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేర్చాలని మాయ మాటలు చెప్పి జితేందర్ సింగ్ నగర్ అంబేద్కర్ నగర్ 1066 సర్వే నంబర్ లో 40 సంవత్సరాలుగా నివసిస్తున్న పేద ప్రజలని భూమిలేని నిర్వాసితులుగా చేసి జి ప్లస్ వన్ వాగ్దానం చేసి జి ప్లస్ త్రీ ని నిర్మించి ఇప్పటికీ ఎనిమిది సంవత్సరాల కాలం గడుస్తున్నది. కానీ ఎంతోమంది చనిపోయిన ఇప్పటికీ లబ్ధిదారులకి అనగా స్థానిక గుడిసె వాసులకి ప్రజలకి డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదు. కనీసం ఇచ్చిన శిధిలావస్థలో ఉన్న డబుల్ బెడ్ రూములు ఏది నిర్మాణం పనిచేయలేని స్థితికి దిగజారినాయి ఇప్పటికైనా ఏదిఏమైనా పేద ప్రజల దరికి చేర్చాలని ఇందిరమ్మ పథకం కింద ప్రస్తుత ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తను ఎమ్మెల్యేగా లేకముందుకు అనేక పోరాటాలు చేసి ఎస్సీలు ఎస్టీలు, బీసీలు మైనార్టీలకు సంబంధించిన పేద ప్రజలందరికీ స్థానికంగా ఉన్న ప్రజల స్థితిగతులను చూసి వారు అనుభవిస్తున్న పరిస్థితులను వర్షాకాలం వస్తే బురదలో వానలో సైతం ఉండడానికి సరియైన సౌకర్యాలు లేక అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారు ని పోరాటం చేసి ఎమ్మెల్యే అయిన నాటి నుంచి అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని మార్చి ప్రతి పేదవాడికి డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని ఆలోచనతో అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రయత్నం చేస్తున్న పరిస్థితులలో కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని నెపంతో స్థానిక ప్రజలకి అన్యాయం చేసే పరిస్థితిని ముందుకు తీసుకొస్తున్నారు. ఇది అవాస్తము అని అక్కడున్న స్థానిక కమిటీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే గారు సభ్యులలో తమ స్థితిగతులు గుడిసెల పరిస్థితులు మారాలని అనేకసార్లు ఎమ్మెల్యేకి విన్నవించిన సందర్భంలో మీ యొక్క స్థలం ఖాళీ చేసిన ప్రతి కుటుంబానికి తోపాటు.. మీ పిల్లలకి న్యాయం చేస్తానని ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారుల ఎంపిక ప్రభుత్వ గైడ్లెన్స్ ప్రకారం ఇస్తున్నాడని కొంతమంది. ఇవ్వడం ఓర్వలేక ప్రభుత్వ



ఉద్యోగులు ఉన్నారని దీనిని ఆపివేయాలని కక్షపూరితంగా వ్యక్తిగత స్వార్థం కోసం ప్రయత్నం చేస్తున్నారు. కావున అక్కడ భూమి స్థలాన్ని వేకేట్ చేసిన, తీసివేసే సందర్భంలో అనేకమంది గుడిసెలు వేసుకొని మాకు కూడా ఇల్లు కావాలని సుమారుగా వేల మంది దరఖాస్తు పెట్టుకున్న పరిస్థితులు ఉన్నాయి ఆ వేల మంది దరఖాస్తు పెట్టుకున్న వారిలో 594 మాత్రమే అక్కడున్న స్థానిక ప్రజలు అని గుర్తించిన... ప్రభుత్వ అధికారులలో పనిచేస్తున్న సందర్భంలో కొన్ని లోపాలు జరిగినవి, జరిగి ఉండవచ్చు కానీ ఒక్కరు ఇద్దరు కోసం తన స్వార్ధ స్వలాభాల కోసం ప్రభుత్వ అధికారులు ఏమైనా వస్తే వాటిని సర్వేచేసి అక్కడున్న స్థానిక లబ్ధిదారులు ఏదైతే ఎమ్మెల్యే గారి పర్యవేక్షణలో అధికారుల పర్యవేక్షణలో సరి అయిన లబ్ధిదారుల ఎంపిక జరిగేదాన్ని, చేస్తున్న వారిని టార్గెట్ చేస్తూ అడ్డంకులు చేయాలని కొంతమంది ప్రయత్నం చేస్తున్నారు. వారి యొక్క స్వలాభాల కోసం చేస్తున్న దాన్ని స్థానిక ప్రజలుగా కమిటీ సభ్యులుగా మేము తిప్పి కొడుతున్నాం. కావున వెంటనే ఎలాంటి అవకతవకలు జరగకుండా స్థానిక ప్రజలుగా మేము అనేకసార్లు ఎమ్మెల్యేకి విన్నవించుకున్నాము కానీ ఎలాంటి అవాంతనీయ సంఘటనలు జరగకుండా మాకు ఇల్లు ఇచ్చే దాంట్లో ఎమ్మెల్యేకి అహర్నిశలు కృషి చేస్తున్న వారికి సపోర్ట్ చేస్తూ మా ఇల్లు మాకు ఇవ్వాలని ఎవరైనా తెలిసి తెలియని పనిచేస్తున్నప్పుడు కొన్ని తప్పులు జరుగుతాయి వారి విషయాలు వారి యొక్క పేరు లేవానే అవగాహనతో, ఆలోచనతో, అనుచిత వ్యాఖ్యలతో ఈ యొక్క డబుల్ బెడ్రూం ఇల్లు పంపిన ఆపాలని చూస్తున్నారు. కాబట్టి వాటిని పట్టించుకోకుండా స్థానిక ప్రజలైన మాకు న్యాయం చేయాలని కోరుతున్నాం. ఈ స్థానిక కమిటీ సమావేశంలో అంబేద్కర్ నగర్ డబుల్ బెడ్ రూమ్ అభివృద్ధి కమిటీ సభ్యులు అధ్యక్షులు ఓరుగంటి స్వామి, కొయ్యడ కృష్ణ, మంద సంపత్, సౌరం రఘు, గద్దపాటి సాయికుమార్, దరిగి రమేష్, ముని సదానందం, మేకల రంజిత్, గద్దపాటి లవ్ కుమార్, మధు, సిద్దు, సందీప్, పద్మ, సంధ్య, సునీత, కొమరమ్మ, మనమ్మ, వరలక్ష్మి, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

# మడిపల్లి బిఆర్ఎస్ యూత్ నూతన అధ్యక్షుడుగా ముంజ రామ్ ఎన్నిక

హన్మకొండ జిల్లా(హాసన్ పర్తి) జై భీమ్ న్యూస్



హాసన్ పర్తి మండలం మడిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బండి రజనీకుమార్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు బుర్ర రాజు, బిఆర్ఎస్వి చంద్రప్రకాష్, ఉపాధ్యక్షులు నవీన్ కుమార్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ బుర్ర రంజిత్ కుమార్ అధ్యక్షతన మడిపల్లి బిఆర్ఎస్ యూత్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. మడిపల్లి బిఆర్ఎస్ యూత్ నూతన అధ్యక్షుడుగా ముంజ రామ్,



ఉప అధ్యక్షులుగా ఇలాసరపు కుమార్, అలుగోజు రంజిత్ లు, ప్రధాన కార్యదర్శిగా ముంజ సునీల్, జక్కుల శ్రవణ్, కో ఆర్డినేటర్ ఎండీ ఆసిఫ్, సంద్ర కమలాకర్ కోశాధికారి మాచర్ల సునిల్ కార్యవర్గ సభ్యులు సుమన్, నితీష్, రంజిత్, రాజేందర్, సాయి, వంశీ, మనోజ్, సోషల్ మీడియా అధ్యక్షులు బుర్ర మహేష్ గౌడ్ ఉపాధ్యక్షులు జంపాల సాయిరాం, ఎండీ అప్సర్ ప్రధాన కార్యదర్శ వై కుమార్, కార్యదర్శి చిర్రా ఆదిత్య జనగాని మహేష్ యూత్ నాయకులు మణికంఠ, తరుణ్, బాలు, పవన్ ప్రకాష్ సురేష్ రాజకుమార్, వార్డ్ నెంబర్ అనిల్, తరుణ్ చంద్, బాబు, బాలు తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రి సెంట్రల్ జైలుకు మిథున్ రెడ్డి తరలింపు

**ఏపీ లిక్కర్ స్కాంలో మిథున్ రెడ్డి అరెస్ట్**

**ఆగస్టు 1 వరకు జ్యుడిషియల్ రిమాండ్**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

ఏపీ లిక్కర్ స్కాం కేసులో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డిని రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ కేసులో కీలక నిందితుడిగా (ఏ4) ఉన్న మిథున్ రెడ్డిని శనివారం రాత్రి 8:30 గంటల సమయంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అరెస్టు చేసింది. విజయవాడలోని సిట్ కార్యాలయంలో సుమారు ఏడు గంటల పాటు సుదీర్ఘ విచారణ అనంతరం మిథున్ రెడ్డిని అరెస్టు చేసినట్లు సిట్ అధికారులు ఆయన కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఆదివారం నాడు విజయవాడ ఏసీబీ కోర్టులో మిథున్ రెడ్డిని హాజరుపర్చగా, కోర్టు ఆయనకు ఆగస్టు 1 వరకు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. దాంతో ఆయనను రాజమండ్రి కేంద్ర కారాగారానికి తరలించారు. రాజమండ్రి జైలు వద్ద వైసీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. పోలీసులు జైలు గేటు వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, కార్యకర్తలను అడ్డుకున్నారు. నేరుగా వాహనంలోనే జైలులోపలికి తీసుకెళ్లారు. దాంతో కార్యకర్తలు వెనుదిరిగారు. ఈ కేసులో లిక్కర్ పాలసీ రూపకల్పన, షెల్ కంపెనీలకు ముడుపుల సరఫరా, ఆర్థిక అవకతవకలు, మనీలాండరింగ్‌లో మిథున్ రెడ్డి ప్రమేయం ఉన్నట్లు సిట్ ఆరోపిస్తోంది. ఈ కేసులో సిట్ ఇప్పటివరకు 300 పేజీల ప్రాథమిక చార్జ్‌షీట్‌ను దాఖలు చేసింది, ఇందులో 268 మంది సాక్షులను విచారించినట్లు, రూ.62 కోట్లు స్వాధీనం చేసుకున్నట్లు కోర్టుకు తెలిపింది. కాగా, వైసీపీ నాయకులు మిథున్ రెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండించారు. మిథున్ రెడ్డి తండ్రి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ, ఈ కేసు పూర్తిగా రాజకీయ కక్షతో కూడినదని, మిథున్ ఎలాంటి తప్పు చేయలేదని, చట్టపరంగా నిర్దోషిగా బయటకు వస్తాడని అన్నారు.

# భారత్ మరో కీలక ఘనత..

**మలేరియా నివారణకు స్వదేశీ వ్యాక్సిన్**

**భారతీయ పరిశోధన సంస్థల కీలక ముందడుగు**

**'అడ్‌ఫాల్సివాక్స్' పేరిట స్వదేశీ మలేరియా వ్యాక్సిన్ అభివృద్ధి**

**సంప్రదాయ వ్యాక్సిన్ లతో పోల్చితే విస్తృత రక్షణ**

ఢిల్లీ, జైభీమ్ న్యూస్

భారత్ మలేరియా నిర్మూలన దిశగా కీలక ముందడుగు వేసింది. భారత వైద్య పరిశోధన మండలి , భువనేశ్వర్‌లోని రీజనల్ మెడికల్ రీసెర్చ్ సెంటర్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మలేరియా రీసెర్చ్ మరియు డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇమ్యూనాలజీ సంయుక్తంగా 'అడ్‌ఫాల్సివాక్స్' అనే స్వదేశీ మలేరియా వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేస్తున్నాయి. ఈ వ్యాక్సిన్‌ను మలేరియాకు కారణమయ్యే అత్యంత ప్రమాదకరమైన ప్లాస్మోడియం ఫాల్సిపారమ్ పరాన్నజీవి యొక్క రెండు కీలక దశలను లక్ష్యంగా చేసుకుని రూపొందించారు. ప్రీ-క్లినికల్ పరీక్షల్లో ఈ వ్యాక్సిన్ అద్భుతమైన ఫలితాలను చూపింది. ఇది ప్లాస్మోడియం ఒకే దశను లక్ష్యంగా చేసుకునే సాంప్రదాయ వ్యాక్సిన్‌లతో పోలిస్తే విస్తృత రక్షణను అందిస్తుందని, రోగనిరోధక వ్యవస్థ నుంచి మలేరియా పరాన్నజీవి తప్పించుకునే అవకాశం తక్కువగా ఉంటుందని పరిశోధనలు చెబుతున్నాయి. దీర్ఘకాల రోగనిరోధక శక్తిని అందిస్తుందని, ఈ వ్యాక్సిన్ సాధారణ గది ఉష్ణోగ్రత వద్ద 9 నెలలకు పైగా స్థిరంగా ఉంటుందని పరీక్షలు సూచిస్తున్నాయి. ఈ వ్యాక్సిన్‌ను లాక్టోకాకస్ లాక్టిస్ బ్యాక్టీరియా ఉపయోగించి తయారు చేశారు, ఇది వ్యక్తులను రక్షించడమే కాకుండా మలేరియా వ్యాప్తిని కూడా తగ్గిస్తుంది. ఐసీఎంఆర్ ఈ వ్యాక్సిన్ టెక్నాలజీని పరిశ్రమలకు, తయారీదారులకు నాన్-ఎక్స్‌క్లూజివ్ ఒప్పందాల ద్వారా లైసెన్స్ చేయాలని యోచిస్తోంది. దీని ద్వారా విస్తృత ప్రజారోగ్య ప్రయోజనాలను సాధించడం లక్ష్యంగా ఉంది. 'మేక్ ఇన్ ఇండియా' ఉద్దేశాన్ని నెరవేర్చే ఈ స్వదేశీ వ్యాక్సిన్, మలేరియా నిర్మూలనలో కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ వ్యాక్సిన్ పరిశోధన, అభివృద్ధి దశలో ఉంది మరియు ఇంకా వాణిజ్య లేదా క్లినికల్ ఉపయోగం కోసం అందుబాటులో లేదు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యేల బృందం

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్



హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ముఖ్యమంత్రి నివాసంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సారథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, మామిడాల యశస్విని రెడ్డి, కేఆర్ నాగరాజులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధిపై సీఎం గారితో చర్చించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్స్, తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలను స్థాపించడం ద్వారా రాష్ట్రంలో నాణ్యమైన విద్యను అందించడానికి మరియు క్రీడలను ప్రోత్సహించడానికి విశేష కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి అంతర్జాతీయ, జాతీయ మరియు రాష్ట్ర స్థాయి క్రీడలలో ప్రాతినిధ్యం వహించిన అనేక మంది క్రీడా దిగ్గజాలు ఉన్నారని, వారిలో చాలా మందికి కేంద్ర ప్రభుత్వం నుండి అర్జున, ద్రోణాచార్య అవార్డులు కూడా లభించాయని సీఎంకి వెల్లడించారు. ప్రస్తుతం వరంగల్ జిల్లాలో జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం ఒక్కటే ఉందని, ఇందులో జిల్లా క్రీడా అథారిటీ ఆధ్వర్యంలో వివిధ క్రీడలు మరియు ఆటలకు సేవలు అందిస్తోందని తెలిపారు. ఈ స్టేడియం రాష్ట్ర, జిల్లా స్థాయి విద్యార్థులు, ప్రాంతీయ క్రీడాకారులు వారి సాధారణ శిక్షణ కోసం ఉపయోగించబడుతుందని తెలిపారు. ప్రస్తుతం వరంగల్ మహా నగరం అన్ని వైపులా విస్తరిస్తూ జనాభా పెరుగుతోందని, కావున ప్రస్తుత స్టేడియం క్రీడాకారుల అవసరాలను తీర్చలేక పోతుందని వివరించారు. అందుకోసం ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ క్రీడా పాఠశాలను మంజూరు చేయవలసిన అవసరం ఉందని ఇది విద్యా అభ్యాసం, ప్రత్యేక క్రీడా శిక్షణలు, రాష్ట్ర, జాతీయ మరియు అంతర్జాతీయ క్రీడా కార్యక్రమాలకు సన్నద్ధమయ్యే విద్యార్థులు, అథ్లెట్లపై దృష్టి పెడుతుందని కోరారు. క్రీడా పాఠశాల ఏర్పాటుకు అవసరమైన ప్రభుత్వ (కుడా) భూమి ధర్మసాగర్ మండలం ఉన్నికిచెర్ల గ్రామంలోని సర్వే. నెం. 325లో 20 ఎకరాల భూమి జాతీయ రహదారి 163కి అనుకోని నగరానికి దగ్గరగా అందుబాటులో ఉందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత వరంగల్ రెండవ అతిపెద్ద నగరంగా వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వరంగల్ ఉత్తర తెలంగాణలో ఒక విద్యా కేంద్రంగా ఉందని, ఇక్కడ నీట్, కాకతీయ విశ్వవిద్యాలయం, డాక్టర్ కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ, ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు, 3 మెడికల్ కాలేజీలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలు వంటి అనేక విద్యా సంస్థలు ఉన్నాయని తెలిపారు. క్రీడా రంగంలో క్రికెట్ అత్యంత ప్రాముఖ్యత క్రీడ కావడంతో చాలా మంది యువత మరియు విద్యార్థులు క్రికెట్ ఆడటానికి ఆసక్తి చూపుతున్నారని మీకూ తెలుసని అందువల్ల వరంగల్‌లో ప్రత్యేక క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేయాలనీ యువత, విద్యార్థుల నుండి డిమాండ్ ఉందని తెలిపారు. వరంగల్ నగరాన్ని తెలంగాణ రెండవ రాజధానిగా అభివృద్ధి చేయడానికి మీరు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారాని, అందులో భాగంగానే నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విమానాశ్రయం, ఇన్నర్ రింగ్ రోడ్, ఓఆర్ఆర్, మెగా టెక్స్‌టైల్ పార్క్ మొదలైన వాటికి భారీ నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే వరంగల్ నగరంలో ప్రత్యేక క్రికెట్ స్టేడియం మంజూరు చేస్తే వరంగల్ మహా నగరానికి మనిహారంగా మారుతుందని కోరారు. హనుమకొండ జిల్లా, ధర్మసాగర్ మండలం, ఉన్నికిచెర్ల గ్రామంలో క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు అవసరమైన 30 ఎకరాల ప్రభుత్వ (%ఖఖణూ%) భూమి అందుబాటులో ఉందని, ఇది జాతీయ రహదారి 163కి ఆనుకుని ఉందని తెలియజేశారు. కావున వరంగల్ నగరానికి తెలంగాణ క్రీడా పాఠశాల, ప్రత్యేక క్రికెట్ స్టేడియంను వీలైనంత తొందరగా మంజూరు చేయాలనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి సారథ్యంలోని ఎమ్మెల్యేల బృందం చేసిన విజ్ఞప్తులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. వెంటనే సంబంధిత శాఖ సెక్రెటరీకి ఫోన్ చేసి వరంగల్ నగరంలో తెలంగాణ క్రీడా పాఠశాల, క్రికెట్ స్టేడియం ఏర్పాటు ప్రత్తిపాదనలు పరిశీలించి అందుకు అవసరమైన విధి విధానాలను రూపొందించాలని ఆదేశించారు. వరంగల్ నగరాన్ని మరింత గొప్పగా అభివృద్ధి చేసేందుకు నా వంతు పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని, అతి త్వరలో క్రీడా పాఠశాల మరియు క్రికెట్ స్టేడియం మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇందుకు ఎమ్మెల్యేల బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అంబేద్కర్ విగ్రహానికి జరుగుతున్న అవమానం

**కుల వివక్షతతో 65వ డివిజన్‌లో ఎల్లాపూర్ గల అంబేద్కర్ విగ్రహం పక్కనుండే డ్రైనేజ్ తీస్తున్న కార్పొరేషన్ అధికారులు**

హన్మకొండ జిల్లా (హసన్ పర్తి) జై భీమ్ న్యూస్



ఎల్లాపూర్‌లో గల డాక్టర్ అంబేద్కర్ విగ్రహం పక్కనుండి గతంలో గ్రామ సర్పంచ్ గా ఉన్నటు వంటి గోలి రామకృష్ణారెడ్డి ట్రాన్స్ఫారం పక్కనుండే గతంలో హనుమకొండ ఎమ్మెల్యే పీవీ రంగారావు నిధులతో చిన్న డ్రైనేజీ నిర్మించారు ఆ రోజుల్లో వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే గ్రామానికి వచ్చినప్పుడు కెఆర్ నాగరాజుకు చాలాసార్లు ఈ డ్రైనేజీ విషయం గ్రామ పార్టీ అధ్యక్షుడు నేదునూరి సునీలు, నాయకులమందరం చెప్పడం జరిగింది నేడు కొంతమంది కుమ్మక్కై కుల వివక్షతతో విగ్రహం లేకుండా చేయాలని కంకణం కట్టుకున్న కొంతమంది విగ్రహం పక్కనుండే కాలువ తీయడానికి కారణం ఏంటి ఇవాళ దళిత బహుజనులు అంతా ఈ మాత్రం బతుకుని వెళ్లబుచ్చుతున్నారంటే ఆయన వల్లే అని చెప్పక తప్పదు ఏ పదవి అయినా ఏ రిజర్వేషన్ అయినా రాజ్యాంగం ద్వారా వచ్చింది గనుక ఇది అవమానకరమని భావిస్తున్నాం దీనికి సంబంధించి మున్సిపల్ కమిషనర్, కలెక్టర్ దీని వెంటనే పరిశీలించి ఇటి కాలువను ఆడున్నటువంటి పోల్ పక్క నుండి నిర్మించాలని అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు రేణుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ కోరారు ఈ సందర్భంగా గ్రామంలో ఆయా పార్టీల రాజకీయ నాయకులు అన్ని సంఘాలు మరియు ఈ విషయాన్ని పరిశీలించి గతంలో కాలువ అక్కడి నుంచే ఉన్నదని చెప్పిన ఇది కట్టకుండా అడ్డం తిరిగినటువంటి గోలి సదాశివరెడ్డి ఏ రోజుకున్న కట్టనివ్వని పరిస్థితికి తీసుకువచ్చి మా డివిజన్ కార్పొరేటర్ పై కూడా దురుసుగా మాట్లాడి ఆ కాలువను ఎట్లా కడతారో ఇక్కడి నుంచి అయితే కట్టనిస్తా లేకపోతే కట్టనివ్వను అవసరమైతే ఈ విగ్రహాలు ఏమి ఉండకుండా తొలగిస్తామని అన్నారు గతంలో కూడా గంగిళ్ళ లింగారెడ్డి విగ్రహాన్ని పెట్టే ప్రయత్నంలో వ్యతిరేకించడం జరిగింది. అదే కాకుండా ఇప్పటికి కూడా ఆయన కులహంకారం చూయిస్తున్నాడు తప్ప కార్పొరేటర్ ను సైతం గ్రామస్తులను సైతం లెక్కచేయడం లేదు కనుక వెంటనే కార్పొరేషన్ కమిషనర్ మరియు కలెక్టర్ ఈ స్థలాన్ని సందర్శించి ఆర్ అండ్ బి హద్దులు ఏర్పాటు చేయాలి. డాక్టర్ అంబేద్కర్ కు అవమానం జరగకుండా చూడాలని మా సంఘం తరఫున డిమాండ్ చేస్తున్నాం. జిల్లాలో ఉన్న అన్ని అంబేద్కర్ సంఘాలు మా గ్రామానికి విచ్చేసి పరిశీలించాలని మనవి చేశారు.

## మరోసారి విదేశీ పర్యటనకు..

# వెళుతున్న ప్రధాని మోదీ

**జులై 23 నుంచి 26 వరకు మోదీ విదేశీ పర్యటన**

**జులై 23 నుంచి 24 వరకు బ్రిటన్ లో పర్యటన**

**25, 26 తేదీల్లో మాల్దీవుల్లో పర్యటన**

న్యూఢిల్లీ, జై భీమ్ న్యూస్

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జులై 23 నుంచి 26 వరకు బ్రిటన్, మాల్దీవుల్లో నాలుగు రోజుల అధికారిక పర్యటనకు వెళ్ళనున్నారు. ఈ పర్యటన ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడం, వాణిజ్యం, భద్రత మరియు ప్రాంతీయ సహకారాన్ని పెంపొందించడం లక్ష్యంగా కొనసాగనుంది.

**బ్రిటన్ పర్యటన (జులై 23-24)..**

బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ ఆహ్వానం మేరకు మోదీ జులై 23-24 తేదీల్లో యూకేను సందర్శిస్తారు. మోదీ యూకేలో పర్యటించడం ఇది నాలుగోసారి. ఈ సందర్శనలో భారత్-యూకే సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం (సీఎస్‌పీ) పురోగతిని సమీక్షించడంతో పాటు వాణిజ్యం, ఆర్థికం, సాంకేతికత, ఆవిష్కరణలు, రక్షణ, భద్రత, వాతావరణం, ఆరోగ్యం, విద్య మరియు ప్రజల మధ్య సంబంధాలపై చర్చలు జరుగనున్నాయి. అంతర్జాతీయ మరియు ప్రాంతీయ అంశాలపై కూడా ఇరు దేశాల నాయకులు చర్చించనున్నారు. ఈ సందర్శనలో భారత్-యూకే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ)పై కూడా కీలక చర్చలు జరిగే అవకాశం ఉంది.

**మాల్దీవుల పర్యటన (జులై 25-26)..**

జులై 25-26 తేదీల్లో మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు ఆహ్వానం మేరకు మోదీ ఆ దేశాన్ని సందర్శిస్తారు. మోదీ మాల్దీవుల్లో పర్యటించడం ఇది మూడోసారి. అంతేకాదు, ముయిజ్జు అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఏ దేశాధినేత లేదా ఏ దేశ ప్రధాని మాల్దీవుల్లో పర్యటించడం ఇదే మొదటిసారి. ఈ పర్యటనలో మోదీ, మాల్దీవుల 60వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో 'గౌరవ అతిథి'గా పాల్గొననున్నారు. 2024 అక్టోబరులో ముయిజ్జు భారత్ పర్యటనలో ఆమోదించిన 'భారత్-మాల్దీవ్స్ సమగ్ర ఆర్థిక మరియు సముద్ర భద్రతా భాగస్వామ్యం' అమలు పురోగతిని ఇరు నాయకులు సమీక్షించనున్నారు. ఈ సందర్శన భారత్ 'నైబర్‌హుడ్ ఫస్ట్' (పొరుగు దేశానికి మొదటి ప్రాధాన్యత) విధానం మరియు 'విజన్ మహాసాగర్' కింద మాల్దీవులతో సంబంధాలను బలోపేతం చేయడానికి ఒక ముఖ్యమైన అడుగుగా భావిస్తున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# నేను దళితుడినని తెలిసిన తర్వాత సినిమా అవకాశాలు తగ్గాయి: బాబు మోహన్

సీనియర్ నటుడు బాబు మోహన్ సినీ పరిశ్రమలో తన అనుభవాలపై తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను దళితుడినని తెలిసిన తర్వాతే తనకు సినిమా అవకాశాలు చాలా తగ్గిపోయాయని ఆయన అన్నారు. దీంతో బాబు మోహన్ వ్యాఖ్యలు ఇప్పుడు సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. నటుడిగా, హాస్య నటుడిగా, సహాయ నటుడిగా ఇలా వందల సినిమాల్లో నటించి ప్రేక్షకుల మన్ననలు పొందారు. ఆ తర్వాత రాజకీయల్లోనూ తనదైన ముద్ర వేశారు. అయితే, ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న బాబు మోహన్ సినీ పరిశ్రమలో కుల వివక్ష ఉందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను దళితుడినని చాలా మందికి తెలియదని, ఈ విషయం తాను కూడా ఎప్పుడు బయటపెట్టలేదన్నారు. కానీ, ఎప్పుడైతే తాను రాజకీయల్లోకి ప్రవేశించిన తర్వాత నా కులం బయటపడిందో అప్పటి నుంచి బాబు మోహన్ దళితుడా? అంటూ కామెంట్లు వినిపించేవన్నారు. ఇదే కారణంతో నాకు వచ్చే సినిమా ఆఫర్లు తగ్గిపోయాయని తెలిపారు. తనను దూరం పెట్టడం మొదలుపెట్టారని, సినీ పరిశ్రమలో ప్రతిభకు బదులు కులానికే ప్రాధాన్యత ఉంటుందని బాబు మోహన్ ఆవేదన వ్యక్తం చేశారు.




# పంచాయితీలతో ప్రాణాలు తీయిస్తున్నారు


మొదటి పేజీ తరువాయి

అవినావభావ సంబంధాలు ఉండి శాంతి భద్రతలు రక్షణలో ఉండేవన్నారు.ఎప్పుడైతే ఫ్రెండ్లీ పోలీసింగ్ పక్కదారి పట్టిందో కొంత మంది పోలీస్ అధికారులు గ్రామాల్లో పల్లెటూర్లలో పట్టణాలలో సెంటర్లలో కాలనీలలో పెద్ద మనుషులు కొనసాగిస్తున్న పంచాయతీలలో డబ్బులు తీసుకుంటూ పెద్ద మనుషులు తీర్మానించిన వ్యక్తుల పట్ల కఠినాతి కఠినంగా వ్యవహరిస్తూ చితకబాదుతున్నారన్నారు.సంబంధం లేని పంచాయతీలను తయారు చేయించి వాటికి వేల వేల రూపాయలను డిపాజిట్లు పెట్టిస్తూ పంచాయతీలలో కూర్చోక పోతే బాగుండదని హుకుం జారీ చేసే స్థాయికి గ్రామస్థాయి,పట్టణస్థాయి పెద్దమనుషుల చెలామని కొనసాగుతుందంటే నేటి ప్రజాస్వామ్యంలో పెత్తందార వ్యవస్థ ఎటు పోతుందో ప్రజలు తేల్చుకోవాలన్నారు.బ్రోకర్ గాల్ల కోసం, భూకబ్జాదారుల కోసం, మాజీ ఎంపీపీలు మాజీ ఎమ్మెల్యేలు,మాజీ మినిస్టర్లు మాజీ కార్పొరేటర్లు మాజీ సర్పంచులు,మాజీ జెడ్పిటిసిలు,మాజీ కార్పొరేషన్ చైర్మన్ ల కోసం గతంలో పనిచేసిన పెద్ద మనుషులు,నేటి తాజా రాజకీయ నాయకుల కోసం కూడా అదే స్థాయిలో పనిచేస్తూ పెద్దమనుషుల పంచాయతీల పేర్ల మీద బ్రోకరిజాన్ని పెంచి పోషిస్తున్నారన్నారు.అసాంఘిక శక్తుల ఆగడాలకు కళ్లెం వేయాల్సిన పోలీసు వ్యవస్థ పెద్ద మనుషుల పెత్తందారి పంచాయతీలను ప్రోత్సహిస్తూ పెద్దమనుషుల ఆధీనంలో కొనసాగుతున్న పంచాయతీలలో డబ్బులు తీసుకుంటున్నారని పెద్ద ఎత్తున పోలీసు వ్యవస్థపై ప్రజల్లో విమర్శలు కలవన్నారు.లైసెన్సులు లేని దందాను కొనసాగిస్తున్న పెద్ద మనుషులను కఠినంగా శిక్షించాలన్నారు.బ్రోకర్ గాళ్ళ కోసం పంచాయతీలను తలపెట్టడానికే ఎక్కువగా మొగ్గుచూపుతున్నారు తప్ప సామరస్యమైన, శాంతియుతమైన, వాతావరణాన్ని ఏర్పాటు చేయడం కోసం మాత్రం కాదన్నారు.పదిమంది కలిసి పంచాయతీల పేర్లు మీద తప్ప తాగుతూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారన్నారు.ప్రజాస్వామ్య విలువలను ప్రజారక్షణను శాంతిభద్రతల విలువలను కాపాడడానికి చట్టాలు న్యాయస్థానాలు ఉన్నప్పటికిని పనికిరాని పెద్ద మనుషుల పెత్తందారు వ్యవస్థలు మాత్రం పెద్ద ఎత్తున ప్రజాస్వామ్యంపై పెత్తనపు యుద్ధాన్ని చేస్తున్నారన్నారు.ఒకప్పుడు పెద్ద మనుషులంటే,నీతి న్యాయం నియమాలకు కట్టుబడి ప్రజలలో అత్యంత గౌరవాన్ని పొందుకునే వాళ్ళన్నారు.నేటి దినాల్లో పెద్దమనుషులు అంటేనే తాగుబోతులు మోసగాళ్లు ప్రజలను మోసం చేసేవాళ్లు పంచాయతీలను ఉల్టా పల్టా చేస్తూ కాలం గడుపుతూ ప్రజలను వేధిస్తూ ప్రాణాలు తోడేసే స్థాయికి పోతూ దిగజారిన విలువలను పెంచి పోషిస్తున్నారని ప్రజల్లో భిన్నాభిప్రాయాలు కలవన్నారు.పెద్దమనుషులంతా ఎక్కువగా పోలీస్ అధికారులతో సత్సంబంధాలు కలవని వాటిని ఆధారంగా చేసుకొని ప్రజలపై జలుం చేస్తూ పంచాయతీలకు రావాలని హుకుం జారీ చేసే స్థాయికి పోలీసుల సపోర్టుతో ప్రజాస్వామ్యం దిగజారుస్తున్నరన్నారు.బలవంతపు పంచాయతీలను కొనసాగిస్తున్న పెద్ద మనుషులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తూ బోక్కల్లో వేయాలన్నారు.శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో పోలీసులు అసలైన క్రిమినల్స్ ను పక్కనపెట్టి సామాన్యుల పట్ల ఉక్కు పాదం మోపడం పూర్తిగా విరుద్ధమని దానిని కేవలం క్రిమినల్ నేర చరిత్ర కలిగిన పెద్దమనుషులు కొంతమంది రాజకీయ బ్రోకర్ గాళ్లు ప్రేరేపిస్తేనే చేస్తున్నారన్నారు.అనాగరీకులతో ఆడుకోవడంలో పెద్ద మనుషులది పెద్దరికం ఎలా అవుతుందంటూ ప్రశ్నించారు.సామాన్య ప్రజలను శాసిస్తూ పంచాయతీల పేర్ల మీద వేధిస్తూ చట్టాన్ని న్యాయస్థానాలను గౌరవించకుండా వాటిని చేతుల్లోకి తీసుకొని అక్రమ పంచాయతీలు కొనసాగిస్తున్న పెద్ద మనుషుల వ్యవస్థను పూర్తిగా రద్దు పరచాలన్నారు.పెద్ద మనుషులు తీర్మానించిన తీర్మానాలను సామాన్య ప్రజలు పోలీస్ స్టేషన్లలోకి తీసుకెళ్లి న్యాయం చేయమని కోరుతుండగా వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా కేసులు కడుతున్న సందర్భాలు లక్షల్లో చూడగలమన్నారు.నిజాయితీగా ప్రజలకు న్యాయం చేసే వాళ్ళు ఏ వ్యవస్థలోనైనా కలరని వాళ్లంతా సమాజ బాగు కోసం,సమాజ ఐక్యమత్యం కోసం,అవినీతి రొంపిలో కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వ వ్యవస్థల రక్షణ కోసం అహర్నిశలు పనిచేస్తూనే ఉంటారన్నారు.అసాంఘిక కార్యకలాపాలను పెంచి పోషించడంలో పెద్దమనుషుల పాత్ర క్రియాశీలకంగా కొనసాగుతుందన్నారు.ప్రేమికులను కలపాలన్న ప్రేమికులను విడగొట్టాలన్న భార్యాభర్తలను కలపాలన్న భార్యాభర్తలను విడగొట్టాలన్న లక్షల రూపాయల్లో పెద్ద మనుషులకు అప్పనంగా చెల్లిస్తే తప్ప పని కుదరదన్నారు.భూముల పంచాయతీల్లో నైతే మరీ దారుణం అయిపోయిందని ఎక్కడ ఖాళీ స్థలం కనబడితే అక్కడ పెద్ద మనుషుల వ్యవస్థ ముందస్తుగా గుడ్డలు పరుస్తూ సామాన్య భూ బాధితుల మధ్య వైరుధ్యాలను వైశ్యామ్యాలను కోపాలను పగలను ప్రతీకారాలను పెంచుతూ పంచాయతీలు పెట్టిస్తూ ఒకరికొకరు కొట్టుకొని పొడుచుకొని ప్రాణాలు తీసుకునే స్థాయికి దిగజారుస్తున్నారు.వేల రూపాయలతో డిపాజిట్లు పెట్టించడం కోసం బలవంతలకు పాల్పడుతున్నారని ఇవ్వకపోతే కేసులు పెట్టిస్తామని పోలీసుల పేర్లు చెప్తూ బెదిరించే స్థాయిలకు పెద్ద మనుషుల దుర్బుద్ధి దిగజారిపోయిందన్నారు.క్రిమినల్స్ ను ప్రోత్సహిస్తూ భూకబ్జాదారులకు కాపలాదారులుగా వ్యవహరిస్తూ పైసలు సంపాదించే సునాయసమైన మార్గాలను ఏర్పాటు చేసుకుంటున్నారన్నారు.పంచాయతీల పేర్ల మీద సామాన్య ప్రజలను వేధింపులకు గురిచేస్తే క్రిమినల్ కేసులు పెట్టి జైల్లో వేయించాలన్నారు.పంచాయతీల తీర్మానాలు చట్ట పరిధిలో న్యాయస్థానాల పరిధిలో ఎలా చెల్లుబాటు అవుతాయో అవన్నీ ఎంత మోసాలో ప్రజలకు ప్రభుత్వాలు అవగాహన కల్పించాలన్నారు.చెల్లుబాటు కానీ పంచాయతీ తీర్మానాల కోసం ప్రజలపై పగలు పెంచడం పెద్దమనుషులకు అలవాటుగా మారిపోయిందన్నారు.చట్టాలను న్యాయస్థానాలను తప్పుదారి పట్టించడానికి పెద్ద మనుషులు తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారన్నారు.బలవంతపు పంచాయతీలు పెడుతున్న పెద్ద మనుషులను బొక్కలో వేయక తప్పదన్నారు.పెద్దమనుషులను ప్రోత్సహిస్తున్న క్రిమినల్ నేర చరిత్ర కలిగిన స్థానిక నాయకులను క్రిమినల్ కేసులు పెట్టి బొక్కల్లో వేయించాలన్నారు.అకారణంగా పంచాయతీలు పెడుతున్న పెద్దమనుషులతో ప్రజలకు తీవ్ర మానసిక వేదనలు,అంతరాయాల నష్టాలు వాటిల్లుతున్నాయని వాటన్నిటిని రూపుమాపుతూ ప్రజలకు రక్షణ కల్పించే బాధ్యతను తెలంగాణ ప్రభుత్వం తీసుకోవాలని సూచించారు.ప్రజల మానప్రాణాలతో చెలగాటలాడుతూ బలవంతపు పంచాయతీలను పెట్టిస్తున్న పెద్ద మనుషుల జాబితాలను స్టేషన్ల వారీగా సిద్ధపరిచి కఠినంగా వ్యవహరించకపోతే ప్రజా పాలన ప్రభుత్వానికి ప్రజాస్వామ్య విలువలకు ప్రజారక్షణను కొనసాగిస్తున్న పోలీసు వ్యవస్థకు విలువే ఉండదన్నారు.

# ప్రేమ, పెళ్లిపై శ్రీలీల స్పందన

టాలీవుడ్ లో అతి తక్కువ కాలంలో స్టార్ గా ఎదిగిన హీరోయిన్ శ్రీలీల. అద్భుతమైన నటన, డ్యాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్ తో భారీ ఫాలోయింగ్ ను సొంతం చేసుకుంది. వరుస సినిమాలతో దూసుకుపోతోంది. బాలీవుడ్ లోకి కూడా ఎంట్రీ ఇచ్చింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ప్రేమ, పెళ్లి అంశాలపై శ్రీలీల ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ప్రస్తుతం తన వయసు 24 సంవత్సరాలు మాత్రమేనని... 30 ఏళ్లు వచ్చేంత వరకు పెళ్లి చేసుకోవాలనే ఆలోచన లేదని శ్రీలీల తెలిపింది. ప్రస్తుతం తన ఫోకస్ మొత్తం సినిమాలపైనే ఉందని చెప్పింది. ప్రైవేట్ లైఫ్ గురించి ఆలోచించేందుకు తనకు సమయం లేదని తెలిపింది. తాను నిజంగా రిలేషన్ లో ఉంటే... అమ్మ తమతో ఉండగలదా అని ప్రశ్నించింది. అమెరికా వెళ్లినప్పుడు కూడా అమ్మ తనతోనే ఉంటుందని తెలిపింది. ఇలాంటి పరిస్థితుల్లో తాను ఎవరితో ప్రేమలో పడగలనని ప్రశ్నించారు. ప్రస్తుతం తనకు పెద్ద సినిమాలు వస్తున్నాయని తెలిపింది. ప్రేక్షకుల అభిమానం పొందడమే తన లక్ష్యమని చెప్పింది.





# పవన్ కల్యాణ్ సరసన రెండో కథానాయకిగా రాశీ ఖన్నా

ప్రముఖ నటి రాశీ ఖన్నా గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమల్లో అగ్ర నటీమణులలో ఒకరిగా ఆమె స్థిరపడ్డారు. దాదాపు దశాబ్ద కాలంగా చిత్ర పరిశ్రమలో ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ఆమెకు అగ్ర కథానాయకుడు పవన్ కల్యాణ్‌తో కలిసి నటించే అవకాశం లభించలేదు. అయితే, పవన్ కల్యాణ్ హీరోగా రూపొందుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంలో ఇప్పటికే శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా, ఈ చిత్రంలో రాశీ ఖన్నా సెకండ్ హీరోయిన్‌గా ఎంపికయ్యారు. ఈ మధ్యకాలంలో టాలీవుడ్‌లో అవకాశాలు తగ్గిన రాశీకి ఇది ఒక మంచి అవకాశం అని ఆమె అభిమానులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఆమె హైదరాబాద్‌లో జరుగుతున్న షూటింగ్‌లో పాల్గొంటున్నారు. పవన్ కల్యాణ్‌తో కలిసి ఆమె కొన్ని కీలక సన్నివేశాల్లో నటిస్తున్నారు. 'గబ్బర్ సింగ్' విజయం తర్వాత పవన్ కల్యాణ్, హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం ఇది. నవీన్ ఏర్నేని, వై రవిశంకర్ సంయుక్తంగా మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.